నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శనివారం | 11 జనవరి 2025 | పేజీలు 8

కార్పొరేషన్‌లో వేడుకగా..

## ముందస్తు సంక్రాంతి సంబరాలు




రంగనాథస్వామి

## ఉత్తర ద్వార దర్శనం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :**

వైకుంఠ ఏకాదశి వేడుకలు నెల్లూరు లోని ఆలయాల్లో ఘనంగా జరిగాయి. శుక్రవారం తెల్లవారుజాము నుంచి పలు వైష్ణవ ఆలయాలకు భక్తులు భారీ ఎత్తున తరలి వచ్చారు. భక్తులు స్వామివారిని చూస్తూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఆలయాలలో ప్రత్యేక పూజలు అనంతరం భక్తులకు స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. నెల్లూరు జిల్లా వ్యాప్తంగా కొన్ని లక్షల మంది భక్తులు రాత్రి వరకు దేవాలయాలు సందర్శించినారు. నెల్లూరు రంగనాయకుల పేటలోని శ్రీ తల్పగిరి రంగనాథస్వామి దేవస్థానానికి స్వామివారి దర్శనానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ మరికొంత మంది ప్రముఖులు ఉత్తర ద్వారంలో విచ్చేశారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వారికి తీర్థ ప్రసాదాలు ఇచ్చి అర్చకులు ఆశీర్వచనాలు ఇచ్చారు. దేవస్థానంలో విశేష పుష్పాలంకరణ చేసినారు. దేవస్థానంలో భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. వైకుంఠ ఏకాదశి పరమ -మిగతా 2లో



## తిరుపతి తరహా ఘటనలు జరగకుండా.. ప్రణాళికతో చర్యలు

మీడియాతో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



- బాధిత కుటుంబాలకు అన్ని విధాల అండగా నిలిచారు
- సీఎం ఆదేశాలతో క్షతగాత్రులందరికీ శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం చేయించాం
- ఘటనకు కారకులుగా భావించిన వారిపై ఇప్పటికే చర్యలు తీసుకున్నాం
- తిరుపతి ఘటన విచారణకు మంత్రివర్గ ఉపసంఘం
- విచారణ నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు
- హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం...
- దేవాదాయశాఖలో అనేక సంస్కరణలు తీసుకొచ్చాం

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

భవిష్యత్‌లో తిరుపతి తరహా ఘటనలు జరగకుండా టీటీడీ, దేవదాయశాఖ, జిల్లా యంత్రాంగం ఉమ్మడి ప్రణాళికతో పటిష్ట చర్యలు తీసుకుంటామని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం నగరంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తిరుపతిలో ముక్కోటి ద్వార దర్శన ఏర్పాట్లలో భాగంగా టోకెన్ల కేటాయింపు క్యూలైన్ వద్ద తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు దుర్మరణం చెందడం దేశ ప్రధాని మొదలు అందరిని కలచివేసిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బాధిత కుటుంబాలను, క్షతగాత్రులను పరామర్శించి ఓదార్చి ఆ కుటుంబాలకు అండగా నిలిచినట్లు చెప్పారు. ముక్కోటి ద్వార దర్శన క్రమంలో ఈ దుర్ఘటన జరగడం చాలా బాధాకరమన్నారు. దుర్ఘటన విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ బాధితులకు అండగా నిలిచేందుకు తనను, హోంమంత్రి అనిత, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను ప్రత్యేకంగా పంపి పరిస్థితులు చక్కదిద్దమని ఆదేశించారన్నారు. అనంతరం సంఘటనా స్థలాన్ని పరిశీలించిన సీఎం.. కారణాలను ఆరా తీసి బాధ్యులైన ఒక ఐఎఎస్, ఐపీఎస్ స్థాయి అధికారులను బదిలీ చేయగా, డిఎస్పీ, టీటీడీ డైరెక్టర్ స్థాయి అధికారిని సస్పెండ్ చేసినట్లు చెప్పారు. బాధితులను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు పరామర్శించి ఆ కుటుంబాలకు ధైర్యం చెప్పామని, క్షతగాత్రులను పరిశీలించి వారు సత్వరం కోలుకునేలా మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించినట్లు చెప్పారు. తొక్కిసలాటలో 35 మంది గాయపడగా, సుమారు ఒకటిన్నర గంటపాటు సీఎం చంద్రబాబు క్షతగాత్రులను పరిశీలించి వారి ఆరోగ్య పరిస్థితి, -మిగతా 2లో

ప్రైవేటు బస్సులు నడిపేందుకు

## ముందుకొస్తే అనుమతి ఇస్తాం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నగరంతోపాటు జిల్లాలోని ఇతర పట్టణాల్లో ప్రవేటు బస్‌లు నడిపేందుకు ఆసక్తి కలిగిన వారు ముందుకు వస్తే వెంటనే అనుమతులిస్తామని కలెక్టర్ ఆనంద్ తెలిపారు. శుక్రవారం నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రాంతీయ రవాణా ఆథారిటీ సమావేశం నిర్వహించారు. నగరంలో ఇప్పటికే పర్మిట్ ఉన్న రూట్లు, నూతన రూట్లలో సిటీ బస్సులు తిప్పుకునేందుకు ప్రవేటు ఆపరేటర్లకు అనుమతి కోసం చేసుకున్న దరఖాస్తులను -మిగతా 2లో

సచివాలయాల పరిధిలో రెవెన్యూ

## వసూళ్లను వేగవంతం చేయండి

కమిషనర్ సూర్యతేజ




గణతంత్ర దినోత్సవ వేడుకలకు

## పటిష్టమైన ఏర్పాట్లు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆనంద్ అధికారులకు సూచించారు. శుక్రవారం నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు గురించి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ -మిగతా 2లో

# సచివాలయాల పరిధిలో రెవెన్యూ వసూళ్లను వేగవంతం చేయండి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని సచివాలయాలలో ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి పన్ను వసూళ్లను వేగవంతం చేసి నిర్దేశించిన లక్ష్యాలను 100% పూర్తి చేయాలని కమిషనర్ సూర్యతేజ ఆదేశించారు. స్థానిక 7వ డివిజన్ నందు అరుణాచలం వారి వీధి, రైతు బజార్, జయప్రకాశ్ వీధి సచివాలయాల పరిధిలో కమిషనర్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో అనధికారికంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. డివైడర్లకు, కార్పొరేషన్ ఆధ్వర్యంలోని ఇతర నిర్మాణాలకు అవసరమైన రంగులు వేయించేందుకు చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులకు సూచించారు. స్థానిక తడికల బజారు కూడలిలోని అన్న క్యాంటీన్‌ను కమిషనర్ సందర్శించారు ఈ సందర్భంగా క్యాంటీన్లో అందుతున్న అల్పాహారం నాణ్యతను పరిశీలించారు. అనంతరం రోడ్ల పక్కన శిథిలమైన స్థితిలో వదిలేసి ఉన్న వాహనాలను, నిరుపయోగంగా పడి ఉన్న విద్యుత్ స్తంభాలను సంబంధిత డిపార్ట్మెంట్ వారికి తెలియజేసి వెంటనే అక్కడి నుంచి తొలగించాల్సిందిగా కమిషనర్ ఆదేశించారు. భవన నిర్మాణ వ్యర్థాలను రోడ్లపై వేస్తున్న వారిని గుర్తించి జరిమానాలు విధించాలని ఆదేశించారు. స్థానిక రైతు బజార్‌ను సందర్శించి ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ పనితీరు, మరుగుదొడ్ల పరిశుభ్రతను పరిశీలించి, ఇతర అంశాలను నిర్వాహకులు, దుకాణదారులు, ప్రజ లను అడిగి తెలుసుకున్నారు. స్థానిక ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ పంపింగ్ స్టేషన్ పనితీరును కమిషనర్ పరిశీలించారు. వాటర్ ట్యాంక్‌లోని వాటర్ లెవెల్, క్లీనింగ్ డేట్ తదితర అంశాలను పరిశీలించి సిబ్బందికి వివిధ సూచనలు జారీ చేశారు. డివిజన్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పనులు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని అధికారులు, సచివాలయ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు. స్థానికంగా ఉన్న పంటకాలువను ఆక్రమిస్తూ జరిగిన భవన నిర్మాణాన్ని గుర్తించిన కమిషనర్ వార్డు ప్లానింగ్ గత కార్యదర్శికి, అనధికార ఫ్లెక్సీల తొలగింపులో నిర్లక్ష్యంగా వ్యవహరించినందున వార్డు ప్లానింగ్ ప్రస్తుత కార్యదర్శికి, పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందున వార్డు అడ్మిన్ సెక్రటరీకి షోకాజు నోటీసులు జారీ చేయమని ఆదేశించారు.

కార్యక్రమంలో 7వ డివిజన్ కార్పొరేటర్ మాల్యాద్రి, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్‌ఈ రామ్మోహన్‌రావు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. చైతన్య, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్టమైన ఏర్పాట్లు

*(మొదటి పేజీ తరువాయి)*

పరిసరాలను అత్యంత పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పెరేడ్ గ్రౌండ్స్ భద్రతకు ప్రాధాన్యమిచ్చి పోలీస్ శాఖ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలిపే శకటాలను అందంగా, విజ్ఞానదాయకంగా తయారుచేసి ప్రదర్శించాలన్నారు. అలాగే వేడుకలకు హాజరయ్యే ప్రముఖులకు అల్పాహారం, ఇతర అవసరాలను గుర్తించి అందించాలన్నారు. పోలీస్, సాయుధ దళాలు, ఎన్‌సిసి సంయుక్తంగా కృషి చేసి కవాతు ప్రదర్శనలివ్వాలని కోరారు. అదేవిధంగా విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకునే విధంగా నిర్వహించేందుకు విద్యార్థులకు తగిన తర్ఫీదునివ్వాలన్నారు. ఉద్యోగులకు అందించే మెరిట్ సర్టిఫికెట్లకు తగు ప్రతిపాదనలను నిర్ణీత సమయంలోగా పంపాలన్నారు. సమావేశంలో నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ, డీఆర్‌ఓ ఉదయ భాస్కర్ రావు, ఆర్డీఓ అనూష, డీఈవో ఆర్.బాలాజీరావు, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, డీఆర్‌డీఏ, హౌసింగ్, ఏపీఎంఐపీ పీడీలు నాగరాజ కుమారి, వేణుగోపాల్, శ్రీనివాసులు, డీటీసీ చందర్, డీపీవో శ్రీధర్‌రెడ్డి, డీసీఓ గురప్ప, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బి, ఆర్డబ్ల్యూఎస్, ఎస్‌ఈలు దేశ్ నాయక్, గంగాధర్, వరప్రసాద్, జిల్లా హార్టికల్చర్ అధికారి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు బస్సులు నడిపేందుకు ముందుకొస్తే అనుమతి ఇస్తాం

*(మొదటి పేజీ తరువాయి)*

పరిశీలించారు. ప్రభుత్వ ప్రజా రవాణా శాఖ (ఆర్‌టీసీ) లేవనెత్తిన అనుమానాలను నివృత్తి చేసి అనుమతి మంజూరు చేయాలని సూచించారు. నెల్లూరు నగరం తో పాటు రూరల్ పరిధిలో ప్రతిపాదించిన ఇప్పటికే అనుమతి ఉన్న 7 రూట్లలో, నూతనంగా అనుమతి కోరిన 7 రూట్లలో ప్రవేటు బస్ సర్వీసులు తిప్పుకునేందుకు దరఖాస్తులను జిల్లా కమిటీ ఆమోదిస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఆర్టీసీ కూడా ప్రవేట్‌తో పోటీ పడి టౌన్ సర్వీసులు నడపాలని సూచించారు. ప్రభుత్వ, ప్రయివేటు విభాగాలు అంతిమంగా ప్రజలకు సేవ చేసేందుకు పోటీ పడాలని కోరారు.



సమావేశంలో ఉప రవాణా కమిషనర్ చందర్, ఆర్టీఓ సిరి చందన, జిల్లా ప్రజా రవాణా అధికారి మురళీ బాబు, పలువురు రవాణా, ప్రజా రవాణా శాఖల అధికారులు, ప్రవేట్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

### కార్పొరేషన్‌లో వేడుకగా..

## ముందస్తు సంక్రాంతి సంబరాలు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలో ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలను శుక్రవారం నిర్వహించారు. సంబరాల్లో ముఖ్య అతిథిలుగా నగర మేయర్ స్రవంతి జయవర్ధన్, కమిషనర్ సూర్యతేజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. అన్ని రకాల సంప్రదాయక ఏర్పాట్లతో నెల్లూరు నగరపాలక సంస్థ ప్రాంగణంలో సంక్రాంతి వైభవం ఉట్టిపడుతోందని తెలిపారు. ముఖ్యంగా భవిష్యత్ తరాల వారికి మన సంస్కృతి, సంప్రదాయాలు, కట్టుబాట్లు, మన పండుగలు గుర్తుండేలా ప్రతి ఏటా నగరపాలక సంస్థ కార్యాలయంలో అద్భుతమైన అలంకరణలను ఏర్పాటు చేసి, పండుగను అత్యంత శోభితంగా అధికారులు, సిబ్బంది అందరితో కలిసి నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేసారు. మన పిల్లలకు సంక్రాంతి భోగి కనుమ పండుగల విశిష్టతను తెలియజేసి పండుగలో భాగమైన భోగి మంటలు, గొబ్బెమ్మలకు పూజలు, కోలాట ప్రదర్శనలు, రంగవల్లుల అలంకరణలు, హరిదాసు వేషధారణ, సాంప్రదాయ దుస్తులు వంటి వాటిని పరిచయం చేస్తూ తర్వాతి తరాలకు పండుగను తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని మేయర్ వెల్లడించారు. సంబరాల్లో భాగంగా చిన్నారులు ప్రదర్శించిన కోలాటం, గంగిరెద్దుల నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యాలయ ప్రాంగణంలో భోగి మంటలను మేయర్ కమిషనర్ వెలిగించారు. డిజే పాటలకు సిబ్బంది చేసిన నృత్యాల్లో మేయర్, కమిషనర్ ఉత్సాహంగా పాల్గొన్నారు. వేడుకల్లో కార్పొరేటర్ సత్తార్ బాషా, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రంగనాథ స్వామి ఉత్తర ద్వార దర్శనం



*(మొదటి పేజీ తరువాయి)*

పవిత్రమైన రోజున ఉత్తర ద్వారా దర్శనంతో స్వామి వారిని దర్శించుకుంటే జన్మ జన్మల పాపాలు తొలగిపోయి పుణ్యలోకాలు ప్రాప్తి స్తాయని భక్తుల నమ్మకం. వైకుంఠ ఏకాదశి పర్వదినాన తెల్లవారు జాము నుండి భక్తులు విశేషంగా స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం వారు అన్ని ఏర్పాట్లు చేసినారు. క్యూలైన్ లోని భక్తులకు మంచినీటి సరఫరా చేశారు. వారికి తీర్థ ప్రసాదాలు అందించారు. క్యూ లైన్‌లో ఎవరికైనా అస్వస్థతకు గురైతే వారికి వెంటనే అందుబాటులో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. గుడికి వచ్చిన భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించామని ఆలయ కార్యనిర్వ హణాధికారి ఆళ్ళ శ్రీనివాస రెడ్డి తెలిపారు.

# తిరుపతి తరహా ఘటనలు జరగకుండా ప్రణాళికతో చర్యలు

*(మొదటి పేజీ తరువాయి)*

యోగక్షేమాలు తెలుసుకుని పరామర్శించినట్లు చెప్పారు. దుర్మరణం చెందిన ఆరుగురు కుటుంబ సభ్యులకు ఒక్కొక్క కుటుంబానికి 25 లక్షలు, తీవ్రగాయాలైన వారికి 5 లక్షలు, స్వల్ప గాయాలైన వారికి 2 లక్షల చొప్పున ప్రభుత్వ సాయంగా అందించినట్లు చెప్పారు. ఆరు మృత దేహాలకు పోస్టుమార్టం జరిపించి వారి స్వస్థలాలకు పంపినట్లు చెప్పారు. వీరిలో నలుగురు మన రాష్ట్రానికి చెందినవారు కాగా, ఒకర కేరళ, మరొకరు తమిళనాడు రాష్ట్రానికి చెందినవారుగా మంత్రి చెప్పారు. తిరుపతి విష్ణు నివాసం వద్ద ఏర్పాటు చేసిన క్యూలైన్ వద్ద షుగర్ లెవల్స్ తగ్గి ఓ మహిళ కళ్లు తిరిగి పడిపోవడంతో ఆమెను బయటకు తీసుకువెళ్లే క్రమంలో టోకెన్లు ఇస్తున్నారని భావించిన భక్తులు తోసుకోవడంతో తొక్కిసలాట జరిగిందన్నారు. ఆ మహిళను బయటకు తీసుకెళ్లే క్రమంలో ఒకవైపు తెరవాల్సిన గేటు.. మరోవైపుకు తెరవడంతో ఈ తొక్కిసలాట జరిగిందన్నారు. తిరుపతిలో తొమ్మిది కేంద్రాల్లో 90 కౌంటర్లు ద్వార దర్శన టోకెన్ల కేటాయింపు కోసం ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

**తిరుపతి ఘటనపై సంపూర్ణ విచారణకు ఉప సంఘం :**

ఘటనపై సంపూర్ణ విచారణకు మంత్రివర్గ ఉప సంఘాన్ని సీఎం నియమిస్తూ ఆదేశాలిచ్చారని చెప్పారు. విచారణ పూర్తయిన వెంటనే ఇందుకు కారణమైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికార యంత్రాంగం, టీటీడీతో సమీక్షలు నిర్వహించి పటిష్ట చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక కార్యాచరణతో పనిచేస్తామని మంత్రి చెప్పారు.

**సీఎం ఆదేశాలతో క్షతగాత్రులకు వైకుంఠ ద్వార దర్శనం :**

తిరుపతి తొక్కిసలాట ఘటనలో క్షతగాత్రులకు ప్రత్యేక వైకుంఠ ద్వార దర్శనం కల్పించినట్లు మంత్రి చెప్పారు. క్షతగాత్రులందరూ తమకు తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనం చేయించాలని సీఎంను కోరగా, స్పందించిన సీఎం క్షతగాత్రులందరికీ ప్రత్యేక ఏర్పాట్లు చేసి వైకుంఠ ద్వారం ద్వారా ఉత్తర ద్వార దర్శనం చేయించినట్లు చెప్పారు. మొత్తం 52 మందికి దర్శనం చేయించినట్లు చెప్పారు. తమకు మెరుగైన వైద్యం అందించి, వైకుంఠ ద్వార దర్శనం కల్పించిన సీఎం చంద్రబాబుకు బాధితులు కృతజ్ఞతలు తెలిపి సంతృప్తి వ్యక్తం చేసినట్లు



మంత్రి చెప్పారు.

**హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం.. దేవాదాయ శాఖలో అనేక సంస్కరణలు తీసుకొచ్చాం :**

రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్న మంత్రి.. దేవాదాయ శాఖలో అనేక హామీలు నెరవేర్చినట్లు చెప్పారు. ప్రధానంగా గతంలో ధూపదీప నైవేద్యాలకు రూ.5 వేలు ఇస్తుండగా, 5400 ఆలయాల్లో ఒక్కొక్క ఆలయానికి ప్రస్తుతం రూ.10 వేలు ఇస్తున్నామని, అర్చకులకు గతంలో రూ.10 వేలు వేతనం ఇస్తుండగా, తమ ప్రభుత్వం రూ.15 వేలు ఇస్తుందని, వేద విద్యార్థులకు రూ.3 వేలు సంభావన అందించి వేద విద్యను ప్రోత్సహిస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఆలయాల్లో ఖాళీగా వేదపండితుల పోస్టులను వేదం చదువుకున్న విద్యార్థులతో భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని 1492 ఆలయాలకు త్వరలోనే పాలక మండళ్లను నియమిస్తామని, ఇందులో ఒక నాయీబ్రాహ్మణుడు, బ్రాహ్మణులకు స్థానం కల్పించనున్నట్లు చెప్పారు. వేదాలు, ఆగమ శాస్త్రాలను తూచ తప్పకుండా పాటిస్తూ.. సనాతన హిందూ ధర్మ పరిరక్షణకు, భక్తులకు భగవదానుగ్రహం కల్పించేందుకు తమ ప్రభుత్వం దృఢ సంకల్పంతో పనిచేస్తుందని మంత్రి చెప్పారు.

# తొలి ఏకాదశి సందర్భంగా స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కావ్య

**బోగోలు, మేజర్‌న్యూస్ :** ఆ భగవంతుని చల్లని చూపు కావలి నియోజకవర్గ ప్రజలపై వెళ్ళువెలల ఉండాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. బోగోలు మండలం కొండ బిట్రగుంట ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు శుక్రవారం ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా కావలి ఎమ్మెల్యే కుమార్తె సంహితరెడ్డి, అల్లుడు బినీత్ రెడ్డితో కలిసి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయాలకు విచ్చేసిన ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు ఘన స్వాగతం పలికారు. స్వామివారికి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే తీర్థ, ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. ముక్కోటి ఏకాదశి విశిష్టతను తెలియజేశారు. కావలి నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని



ఆయన కోరుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సత్యనారాయణ చార్యులు, ఆలయ ఈఓ రాధాకృష్ణ, మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, కోడూరు వెంకటేశ్వర్లు, ఎర్రం వెంకటేశ్వర్లు, సుబ్బారెడ్డి, రావి విజయ్, చిలకపాటి వెంకటేశ్వర్లు, ఘట్టాల సుబ్బయ్య, పుట్టా సుబ్బారావు, తులసీరామ్ యాదవ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


# రూరల్‌లో సబ్సిడీ రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం : ఎంపీడీఓ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, ఇతర కార్పొరేషన్ల ద్వారా ఆర్థికంగా వెనకబడిన వారికి జీవనోపాధి కల్పించు నిమిత్తం 58 మందికి సబ్సిడీతో కూడిన బ్యాంకు ఋణాలు అందజేయుటకు ఈనెల 16వ తేదీ లోపల ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఎంపీడీవో వి.శైలేంద్ర కుమార్ తెలిపారు. బీసీ కార్పొరేషన్ ద్వారా 30 మంది, కాపు కార్పొరేషన్ ద్వారా 10, రెడ్డి కార్పొరేషన్ ద్వారా 4, ఈబీసీ కార్పొరేషన్ ద్వారా 3, కమ్మ కార్పొరేషన్ ద్వారా 3, ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా 1 బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా 1 మొత్తము 52 మందికి సబ్సిడీతో కూడిన బ్యాంకు ఋణములు అందజేయడం జరుగుతుందని ఎంపీడీవో పేర్కొన్నారు. జనరిక్ మెడికల్ షాపుల కొరకు కమ్మ కార్పొరేషన్ ద్వారా 1, రెడ్డి కార్పొరేషన్ ద్వారా 1, ఈబీసీ కార్పొరేషన్ ద్వారా 2, ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా 1 బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా 1 మొత్తము 6 మందికి సబ్సిడీతో కూడిన బ్యాంకు ఋణాలు అందజేయడం జరుగుతుందని ఎంపీడీవో పేర్కొన్నారు. సబ్సిడీ ఋణాలకు దరఖాస్తు చేయువారు వారి దరఖాస్తును ఏపీ ఓబిఎంఎంఎస్ నందు ఈనెల 16వ తేదీ లోపల ఆన్‌లైన్ చేసుకోవాలని కోరారు. దరఖాస్తుదారుడు కులము సర్టిఫికేట్, పుట్టిన తేదీ సర్టిఫికేట్, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, బ్యాంక్ పాసుబుక్, సెల్ ఫోన్ నంబర్ తీసుకుని ఆన్‌లైన్ సెంటర్స్ నందు గాని సమీప సచివాలయాలలో గాని దరఖాస్తు చేసుకోవాల్సిందిగా నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వి.శైలేంద్ర కుమార్ తెలిపారు.

# వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో వైకుంఠ ఏకాదశి

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండ పై వేంచేసియున్న వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నందు శుక్రవారం నాడు వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి ) సందర్భంగా అబిషేకం, గోవింద నామ సంకీర్తనలతో గిరిప్రదక్షిణ అనంతరం స్వామి వారు ప్రత్యేక పుష్పాలంకరణలతో భక్తులకు వైకుంఠ ద్వారం నుండి ఉత్తరద్వార దర్శనమిచ్చారు. సాయంత్రం పల్లకి సేవ కార్యక్రమాలు ప్రధాన అర్చకులు భాస్కరాచార్యులు వైదిక పర్యవేక్షణలో కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి మాట్లాడుతూ.. స్వామి వారి ఆశిస్సులు అందరికి ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు. శ్రీ



ప్రసన్న ఆంజనేయ స్వామి కోలాట భజన మండలి వారి కోలాటం భక్తులను అలరించింది. వైకుంఠ ఏకాదశి ఉభయకర్తలుగా పొంగూరు నారాయణ కుటుంబ సభ్యులు, పూలంగి సేవ, ఉత్తర ద్వార దర్శనంకు కీ.శే ప్రత్తి రమేష్‌బాబు గారి కుటుంబ సభ్యులు వ్యవహరించగా ఆలయ కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి, అర్చకులు కృష్ణమాచార్యులు, మురళీధరాచార్యులు, అప్పలాచార్యులు, రాఘవాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మోటార్ బైకులు ఢీ.. పలువురుకు గాయాలు



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రమైన తూర్పుపూండ్ల రోడ్డు వద్ద మోటార్ బైక్‌లు డీ కొన్న సంఘటనల్లో స్కూటరిస్తులకు గాయాలయ్యాయి. గాయపడిన వారిని తూర్పుపూండ్ల నుండి సైదాపురంకు వెళుతున్నటువంటి ముందు బైకును ఎనక నుండి మరో బైక్ ఢీ కొట్టి పడిపోవడం జరిగింది. అయితే ఢీ కొట్టినటువంటి బైకు అదుపుతప్పి పొదల్లోకి వెళ్లడం జరిగింది. రోడ్డున వెళ్లే వాహనదారులు సంఘటన స్థలాన్ని గమనించి 108 వాహనంకు ఫోన్ చేయడం జరిగింది. తక్షణమే స్పందించిన 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని గూడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.

## సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎంపీపీ



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంలో శుక్రవారం జరిగిన సర్వసభ్య సమావేశానికి హాజరైన మాజీ ఎంపీపీ నోటీ రమణారెడ్డి మండల అధికారులతో సమీక్షించారు. మండలంలో అభివృద్ధి పనులపై ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్‌తో పలు అంశాలపై చర్చించి మండల ప్రాంతాలలోని పల్లెలలో ప్రజలకు అవసరమైన రోడ్లు ఇల్లు నీటి సదుపాయం ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు కావలసిన వసతులు కల్పించాలని అంతేకాకుండా వాతావరణం అంతగా బాగాలేదని గ్రామాలలో పరిసరాల పరిశుభ్రతగా ఉంచాలని పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నోటీ రమణారెడ్డి కర్ణం శ్రీనివాసులు నాయుడు, యోగి జడ్పిటిసి పోలయ్య ఇదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా హైప్స్ వీ సిల్క్స్ ప్రారంభం



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని స్థానిక గాంధీ బొమ్మ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన హైప్స్ వీ సిల్క్స్ కంచి కౌషియా పట్టు ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా హైప్స్ వీ సిల్క్స్ చైర్మన్ పెరుమాళ్ రెడ్డి, ఎండిలు సంయుక్త రాణి, హరికేశ్ మాట్లాడుతూ.. నెల్లూరు ప్రజల కోసం అనేక రకాల వెరైటీలతో కంచి కౌషియా పట్టు వస్త్రాలను అందుబాటులోకి తీసుకొని వచ్చామన్నారు. ఇప్పటికే విజయవాడ, శ్రీకాళహస్తిలో తమ షోరూమ్‌లు ఉన్నాయని మూడో షోరూమ్‌గా నెల్లూరులో అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. కంచి పట్టు, ధర్మవరం, బ్రైడల్, బనారస్ – బనారసీ, కోయంబత్తూరు – కాటన్ రాజస్థాన్ – కోటా ,జైపూర్ మల్మల్ అనేకరకాల వెరైటీలను తీసుకొని వచ్చామన్నారు. దృష్టిలో ఉంచుకొని 599 రెండు శారీలు 699కు మూడు శారీలు, 899కి రెండు షర్టు అందిస్తున్నామన్నారు. నెల్లూరు జిల్లా ప్రజల తమను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.

## సీఎస్‌డీపీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పంచాయతీకార్యదర్శుల గ్రేడ్6 డిజిటల్ అసిస్టెంట్ అసోసియేషన్ (పిఎస్‌డిఏ) రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఆత్మకూరు మండలపరిషత్ కార్యాలయంలో మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి తదితరుల చేతులమీదుగా ఆవిష్కరించారు. నూతన క్యాలెండర్‌ను ఆందంగా తీర్చిదిద్దిన యూనియన్ నాయకులను ఎంపిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్, పరిపాలనాధికారి కె.శ్రీనివాసరావు, ఇవోపిఆర్‌డి డేవిడ్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, డిజిటల్‌అసిస్టెంట్లు వేణు, ముజాఫర్, వినయ్, వినయ్‌క్రాంత్, శ్రీధర్, రాజేష్, కవిత, షబీనా, నందకిషోర్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన జనసేన నాయకులు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండల పరిధిలోని ములుముడి గ్రామంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ములుముడి ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమానికి జనసేన రూరల్ ఇన్‌చార్జ్ పావుజెన్ని చంద్రశేఖర్ రెడ్డి, జనసేన సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున్ యాదవ్, సీనియర్ జనసేన నాయకులు కాకు మురళి రెడ్డి తదితరులు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నూనె మల్లికార్జున యాదవ్, పావుజెన్ని చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. "సంస్కృతిని, క్రీడా ఆవశ్యకతను పాటిస్తూ యువతకు ఇలాంటి కార్యక్రమాలు అత్యంత ప్రేరణాత్మకంగా ఉంటాయని ఈ తరహా పోటీల ద్వారా స్నేహభావం, ఐక్యత, క్రీడా స్ఫూర్తి పెరుగుతుంది," అని అన్నారు. ఇతర నాయకులు కూడా యువతను క్రీడలతో పాటు సమాజ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. టోర్నమెంట్‌కు ప్రతిస్పందన ఇంత గొప్పగా ఉండటంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యమంలో జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందర్ రామిరెడ్డి జనసేన కార్యాలయ ఇన్‌చార్జ్ జమీర్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్‌క్రాస్ ప్యాట్రన్ సభ్యత్వం స్వీకరించిన రొటేరియన్ దినేష్



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు, టివియస్ షోరూమ్, నయరా పెట్రోల్ బంక్ నిర్వాహకులు చెన్నంశెట్టి దినేష్ రెడ్ క్రాస్ జీవిత పోషక (ప్యాట్రన్) సభ్యత్వం స్వీకరించారు. శుక్రవారం ఆర్డీఓ, రెడ్‌క్రాస్ అధ్యక్షులు ఎం.సన్నీ వంశీకృష్ణకు జీవిత పోషక సభ్యత్వ రుసుము 25వేలరూపాయలు చెక్ అందించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ రక్త కేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ దినేష్‌ను ఆర్డీఓకు పరిచయం చేస్తూ, దినేష్ విద్యార్థిగా ఉన్నప్పుడు రెండుసార్లు తమిళనాడు రాష్ట్ర కిక్ బాక్సింగ్ చాంపియన్‌గా గెలుపొందాలని, రోటరీక్లబ్ అధ్యక్షునిగా ఉన్నప్పుడు కావలిలో డయాలిసిస్ సెంటర్ నెలకొల్పారని చెప్పారు. ఆర్డీఓ దినేష్‌ను అభినందించి, శాలువాతో సత్కరించారు. పట్టణంలోని వివిధ రంగాల ప్రముఖులు, దాతలను జీవిత పోషక సభ్యులుగా చేర్చాలని రెడ్‌క్రాస్ ప్రతినిధులకు ఆర్డీఓ సూచించారు. ముందుగా రెడ్‌క్రాస్ ప్రతి నిధులు ఆర్డీఓను సత్కరించి, నూతన సంవత్సర, ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరం నూతనంగా రోటరీ క్లబ్ సహకారం తో చేపట్టే సేవా ప్రాజెక్టుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవికుమార్‌తోపాటు డి.రవిప్రకాష్, కె.హరి నారపరెడ్డి, కలికి శ్రీహరి రెడ్డి, బియస్ ప్రసాద్, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 'ఉల్లాస్'పై దృష్టి సారించండి : వెలుగు ఏపీఏం చిన్నయ్య



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** ఉల్లాస్ కార్యక్రమం ద్వారా పొదలకూరులోని 69 సెంటర్ల ద్వారా 696 మంది నిరక్షరాస్యలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు దృష్టి సారించాలని ఏపీఏం చిన్నయ్య కోరారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో ఉల్లాస్ సంబంధించిన బోధన పుస్తకాలను వీవోఏలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పొదలకూరు వెలుగు ఏపీఎం చిన్నయ్య, ఎంఈఓ శోభనాద్రి మాట్లాడుతూ.. 6నెలల్లో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్ది, జిల్లాలో మన మండలాన్ని ముందు వరసలో వుంచేలా కృషిచేయాలన్నారు. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల్లో మహిళల్ని అక్షరాస్యులుగా చేయాలన్నారు. ఆ తర్వాత గ్రామాల్లో అందరికీ ఈ తరగతులు నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరూ చదవడం, రాయడం, సెల్ఫోన్ వినియోగం, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యం, ఆహారం, ఇరుగు పొరుగు, ఆచార వ్యవహారాలు, పిల్లల పెంపకం, ఎన్నికల నిర్వహణ తీరు, చట్టాలపై అవగాహన, టోల్‌ఫ్రీ నంబర్ల ఉపయోగం, గడియారంలో సమయం చూడటం, టైం చూడటం, క్యాలిక్యులేటర్ వినియోగం, సంక్షిప్త సందేశాలు పంపడం, ఈ-మెయిల్, సామాజిక మాధ్యమాల వాడకం, బ్యాంకు లావాదేవీలు, యూపీఐ చెల్లింపులు, వివిధ యాప్‌ల వినియోగంపై అవగాహన కల్పించేలా బోధనా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు, దయాకర్, శ్రీనివాసులు, ఇందిరమ్మ, సరోజ, విజయలక్ష్మి, మండలంలోని వీఓఏలు పాల్గొన్నారు.



# విద్యార్థులకు వ్యాసరచన, పెయింటింగ్ పోటీలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక రాజమోహన్ రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం వివేకానంద జయంతోత్సవాలను పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన, ఫెయింటింగ్ పోటీలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.నారాయణస్వామి తెలిపారు. పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నారు. అనం తరం యువజనోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి వివేకానంద జీవిత విశేషాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే అధ్యాపకులు, విద్యార్థులు కలిసి ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థునీలు రంగవల్లికలు పోటాపోటీగా వేసి గొబ్బెమ్మలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నరసింహులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ముక్కోటి ఏకాదశి



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం చెంచులక్ష్మి పురం గ్రామంలో వెలసిన శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం నందు శుక్రవారం ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారు భక్తులకు ఉత్తర ద్వారా దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వరాహచలం సాయిరాం గ్రామస్తులు భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# అదాని వరల్డ్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** అదాని వరల్డ్ స్కూల్లో శుక్రవారం భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు ముందస్తుగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి కార్యక్రమాన్ని చేశారు. సీఈవో జగదీష్ పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అదేవిధంగా విశిష్ట అతిథిగా వేణుగోపాల్, సిఎస్ఆర్‌హెడ్ రాజేష్ రంజన్, కార్పొరేట్ వ్యవహారాల విభాగం మృత్యుంజయ రామ్, భద్రత అధిపతి వెంకటేష్ భాస్కర్, కార్యక్రమానికి విచ్చేసి తిలకించారు. అనంతరం సీఈఓ మాట్లాడారు. సంక్రాంతి పండగ చాలా విశిష్టమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు : మాజీ ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** ముక్కోటి పర్వదినం సందర్భంగా కావలి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కావలి పట్టణ, నియోజకవర్గ ప్రజలందరికీ ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆ మహావిష్ణువు కృపాకటాక్షము కావలి పట్టణ, నియోజకవర్గ ప్రజలకు సుభిక్షంగా ఉండేలా చూడాలని కోరారు. అలాగే రైతులు సంక్రాంతి పండుగ నందు దాన్యం ఇంటికి తీసుకొచ్చి సుఖసంతోషాలు భోగభాగ్యాలతో కుటుంబం ఆనందంతో గడపాలని దేవున్ని ప్రార్థించారు.

# ఇంజనీరింగ్‌కాలేజిలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని ఆంధ్రా ఇంజనీరింగ్ కాలేజిలో ప్రిన్సిపాల్ శివకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు భోగి మంటలు వేసి, ముగ్గులు వేసి వేడుకలను నిర్వహించారు. విద్యార్థులకు కబడ్డి, క్రికెట్ తదితర ఆటలపోటీలను నిర్వహించి విజేతలకు బహుమతీ ప్రదానం గావించారు. కోలాటం కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవికి ధన్యవాదాలు

### బీజేపీ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రజల అభిప్రాయాలు, సమస్యలను పార్టీ నాయకుల దృష్టికి తీసుకెళ్లగలగడం, ప్రజలకు అనుకూలమైన పరిష్కారాలను అందించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. తాజాగా నా పరిధిలోని మధుమేహ వ్యాధిగ్రస్తుల సమస్యను కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కి తెలియజేసి, ఆ సమస్యను పరిష్కరించడంలో కీలకంగా పనిచేశారు. నవంబర్ 29 2024 తారీఖున కొంతమంది వృద్ధులు నా దగ్గరకు వచ్చి రైల్వేలో దూర ప్రయాణాలు చేసేటప్పుడు డయాబెటిక్ పేషంట్లకి ఆహారం దొరకడంఇబ్బందిగా ఉంది అని తెలియజేయడం జరిగింది. నేను వెంటనే కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవికి ఈమెయిల్, సీపీజీఆర్ఏఎంఎస్ పోర్టల్ ద్వారా సమస్యను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్ళి వారి పీఏతో కూడా మాట్లాడటం జరిగింది. దీనికి సంబంధించి, గ్రీవెన్స్ ఐడి (ఎంఓఆర్ఎల్వై/ఈ/2024/0032279), రైల్వే మంత్రి సంబంధిత రైల్వే అధికారులకు ఈ సమస్యను పరిష్కరించేందుకు ఫార్వర్డ్ చేశారు. 'మధుమేహ పేషెంట్స్‌కి కూడా రైల్వే మెనూలో ఆహారం బుక్ చేయవచ్చు' అని ఈరోజు కొన్ని పత్రికల్లో రావడం నిజంగా చాలా సంతోషమనిపించింది. ఇది డయాబెటిక్ పేషెంట్స్‌కి చాలా సంతోషకరమైన వార్త. ఈ సమస్యను పరిష్కరించిన అశ్విని వైష్ణవికి, రైల్వే అధికారులకు, ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని చిలకా ప్రవీణ్ కుమార్ అన్నారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, ప్రజల అభిప్రాయాలు, సూచనలను ఎంతగానో గౌరవిస్తుందని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు అని పేర్కొన్నారు.

# వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలో వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని సుద్దబావి, బ్రాహ్మణవీధుల్లో వెలసి ఉన్న శ్రీసీతారాములస్వామి ఆలయాల్లో ఉత్తర ద్వారము ద్వారా స్వామివారులను దర్శించుకునేలా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఉత్తర ద్వారము ద్వారా స్వామి వారిని దర్శించుకుంటే సకలపాపకర్మలు హరించి ఆ దేవదేవుని కరుణ కటాక్షములు కలుగుతాయని భక్తుల విశ్వాసం. అర్చకులు స్వామివార్లను పూలతో విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించి కాయాకర్పూరం అందజేసి మొక్కులు తీర్చుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. దుత్తలూరులో మండలంలోని రెడ్లదిన్నె కొండపై వెలసి ఉన్న శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు. అలాగే నర్రవాడ, నందిపాడు, బ్రహ్మేశ్వరం, కొత్తపేట తదితర ఏకాదశి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో ఆలయాలకు చేరుకొని స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు చేపట్టారు.

# మంచి నీటి కష్టాలను తీర్చిన ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు, మేజర్‌న్యూస్ :** కందుకూరు పట్టణంలోని 6వ వార్డు సుందరయ్య నగర్ కాలనీలో మంచినీటి పబ్లిక్ కుళాయిలను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. గత దశాబ్ద కాలంగా సుందరయ్య నగర్‌లో ఉన్న మంచి నీటి సమస్యకు ఉన్నతాధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పరిష్కారం చూపలేదని, కానీ గత ఎన్నికల ప్రచారంలో భాగంగా సుందరయ్య నగర్‌కు వచ్చిన ఇంటూరి నాగేశ్వరరావుకి స్థానిక ప్రజలు సమస్యలు చెప్పుకోగా అధికారంలోకి రాగానే మీ సమస్యకు పరిష్కారం చూపిస్తానని మాట ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక వాటర్ పైప్‌లైన్ ద్వారా పబ్లిక్ కుళాయిలు ఏర్పాటు చేసి మంచినీటిని అందజేసిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి సుందరయ్య నగర మహిళలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సుందరయ్య నగర్‌లో అన్ని మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానని, వర్షాకాలంలో కాలనీ నీటి ముంపుకు గురి కాకుండా ప్రత్యేక స్ట్రోమ్ వాటర్ డ్రైన్ ద్వారా నీటి మరలించి కాలనీ ముప్పుకు గురికాకుండా చేస్తానని ఎమ్మెల్యే స్థానికులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షులు అహ్మద్ బాషా, మున్సిపల్ కమిషనర్ కే అనూష, మున్సిపల్ డీఈ గణపతి, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, చిలకపాటి మధు, షేక్ మున్నా, షేక్ ఫిరోజ్, షేక్ రూబీ, షేక్ సలాం, ముచ్చు శ్రీను, గడ్డం మాలకొండయ్య, చుండూరి శ్రీను, ఇతర నాయకులు పాల్గొన్నారు.



# జమ్మువరంలో నేడు మంత్రి 'ఆనం' పర్యటన

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గంలోని ఏఎస్పేట మండలం జమ్మువరం గ్రామంలో 11వ తేదీ శనివారం సాయంత్రం నాలుగు గంటలకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పర్యటించనున్నట్లు తెలిపారు. ఏఎస్ పేట మండలం జమ్మువరం గ్రామంలో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రివర్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి పాల్గొంటారు. జమ్మువరం గ్రామంలో నిర్మించిన సిసి రోడ్లు గోకులాల ప్రారంభోత్సవాలు అలాగే అభివృద్ధి పనుల శంకుస్థాపనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తొలిసారిగా వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలకు విచ్చేయుచున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు కోరారు.

## భక్తులకు ఉత్తర ద్వార దర్శనం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** వైకుంఠ ఏకాదశి సందర్భంగా నెల్లూరు మూలపేటలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం నందు ఉత్తర ద్వార దర్శనం భక్తులకు కల్పించారు. స్వామి దర్శనానికి విశేషంగా భక్తులు హాజరైనారు. దేవస్థానంలో విశేష పూలాలంకరణ చేశారు. భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందించారు.

## ఉత్తర ద్వార దర్శనం పూర్వజన్మ సుకృతం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని శ్రీ తల్పగిరి రంగనాథ స్వామిని, నెల్లూరు రూరల్‌లోని శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహ స్వామి వారిని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి ఆమె కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. శుక్రవారం తెల్లవారుజామున రంగనాథ స్వామిని వైకుంఠ ద్వారం గుండా దర్శనం చేసుకునేందుకు విచ్చేసిన ఆమెకు దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీదేవి భూదేవి సమేత రంగనాథ స్వామిని దర్శించుకున్న ఆమె వైకుంఠ ఏకాదశి సందర్భంగా రంగనాథ స్వామినీ ఉత్తర ద్వార నుండి దర్శనం చేసుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు.

## ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు : కావలి ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక బృందావనం కాలనీలో ముక్కోటి ఏకాశ ఏకాదశి సందర్భంగా ఎమ్మెల్యే కుమార్తె సంహిత రెడ్డి అల్లుడు బినీత్ రెడ్డితో కలిసి కావలి పట్టణ బృందావనం కాలనీలోని వెంకటేశ్వర స్వామి విష్ణాలయం వీధిలోని విష్ణుమూర్తిని బోగోలు మండలంలోని ప్రసన్న వెంకటేశ్వర స్వామిని ఆయన దర్శించుకున్నారు. ఆలయాలకు విచ్చేసిన కావలి ఎమ్మెల్యే ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. పాత్రికేయుల తో మాట్లాడుతూ, ముక్కోటి ఏకాదశి విశిష్టతను వివరించి ప్రజలకు తెలియజేశారు. అలాగే దేవుని చల్లని చూపులు ప్రజలపై ఉండాలని తెలిపారు. కావలి నియోజకవర్గం ప్రజలు రైతులు వ్యాపారస్తులు అందరూ ఈ నూతన సంక్రాంతి పండుగ సందర్భంగా వాళ్ళ కుటుంబాల్లో సంతోషం అభివృద్ధి ఉండాలని తెలిపారు.

## వరదరాజ స్వామి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి..



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వరదరాజ స్వామి దేవస్థానం, జొన్నవాడ క్షేత్రంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) పర్వదినం సందర్భంగా శ్రీ స్వామి అమ్మవార్లకు ఉదయం పంచామృత అభిషేకం, గర్భాలయం నందు ప్రత్యేక పుష్పాలంకరణ విశేషంగా నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామి వారు గరుడ సేవ పై భక్తులకు దర్శనమిచ్చారు. నెల్లూరు రవీంద్ర రెడ్డి, రాధమ్మ పల్లిపాడు గ్రామవాస్తవ్యులు ఉభయకర్తలుగా వ్యవహారించారని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆలయ అర్చక, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# జనతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బట్టల పంపిణీ

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కల్లూరు పల్లి గ్రామపంచాయతీ పరిధిలో సంచార జాతులు నివసించేటువంటి ప్రాంతంలో జనతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్కడ నివసించేటువంటి పిల్లలు, పెద్దలకు అందరికీ కూడా బట్టలు పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనతా ఫౌండేషన్ ఫౌండర్ దాసరి ప్రసాద్, వారి మిత్రబృందం చేతుల మీదుగా బట్టల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ సొంత గ్రామాలను వదిలిపెట్టి ఇక్కడ జీవన భృతి కోసం విచ్చేసినటువంటి సంచార జాతుల కుటుంబాలకు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బట్టల పంపిణీ కార్యక్రమాన్ని చేయడం చాలా ఆనందంగా ఉందని, గతంలో కూడా వీరందరికీ కరోనా సమయంలో జనతా ఫౌండేషన్ అనేక సేవా కార్యక్రమాల నిర్వహించిందని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనతా ఫౌండేషన్ నాయకులు పోలిచెర్ల నరేంద్ర, విక్రమ సింహపురి యూనివర్సిటీ జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్



బి.వెంకటసుబ్బారెడ్డి, మనోజ్ రవి, సందీప్, శ్రీకాంత్, మదన్ మస్తాన్ బాబు, నిరంజన్, రాజశేఖర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడిరుణాలకు అర్హులు దరఖాస్తులు చేయాలి : ఎంపీడీఓ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, ఇతర కార్పోరేషన్లు ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వారి జీవనోపాధికోసం సబ్సిడితో రుణాలు మంజూరు చేసేలా ప్రభుత్వం నిర్ణయించిందని స్థానిక ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. మండలంలో 46మందికి 50శాతం సబ్సిడితో బ్యాంకుల నుండి రుణాలు పొందేందుకు అర్హులైన వారు ఈనెల 16వ తేదీలోగా దరఖాస్తులను ఆన్‌లైన్‌ద్వారా అందించాలని ఆయన పేర్కొన్నారు. 3రకాలుగా 2లక్షలు నుండి 5లక్షలవరకు ఈరుణాలుంటాయన్నారు. బీసీ కార్పోరేషన్‌ద్వారా 30మందికి, బ్రాహ్మణకార్పోరేషన్ ద్వారా ఒక్కరికి, రెడ్డికార్పోరేషన్ ద్వారా ముగ్గురికి, ఇబిసి కార్పోరేషన్ ద్వారా ఇద్దరికి, కమ్మకార్పోరేషన్ ద్వారా ఇద్దరికి, ఆర్యవైశ్యకార్పోరేషన్ ద్వారా ఒక్కరికి, చంద్రన్న స్వయంఉపాధి పథకంద్వారా కాపులు 5మందికి, మరియు జనరిక్ మందులషాపు ఏర్పాటుకు కమ్మకార్పోరేషన్ ద్వారా ఒక్కరికి, ఆర్యవైశ్య కార్పోరేషన్‌ద ద్వారా ఒక్కరికి సబ్సిడితో బ్యాంకులనుండి రుణాలు మంజూరవుతాయని ఐజాక్‌ప్రవీణ్ వివరించారు. బిసికార్పోరేషన్ దరఖాస్తుదారులు ఖచ్చితంగా 21నుండి 60సంవత్సరాలలోపువారై ఉండాలని, ఇతర కార్పోరేషన్‌ల దరఖాస్తుదారులు 21నుండి 50సంవత్సరాలలోపు వారై ఉండాలని ఎండివో పేర్కొన్నారు. అర్హులైన వారు కులం, పుట్టినతేదీ సర్టిఫికేట్లు, ఆధార్, రేషన్‌కార్డులు, పాస్‌పోర్ట్‌సైజ్ ఫోటో, బ్యాంకు పాస్‌బుక్, ఫోన్‌నెంబర్లతో ఆన్‌లైన్ సెంటర్‌లోకానీ, సమీప సచివాలయంలో కానీ దరఖాస్తులు చేసుకోవాలని ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు.

# పండుగలు మన జీవన విధానాన్ని తెలుపుతాయి

## శ్రీ గాయత్రి స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు : జడ్పీటీసీ తెనాలి నిర్మలమ్మ, డాక్టర్ రాధ

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని శ్రీ గాయత్రి విద్యామందిర్‌లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణమంతా రంగవల్లికలు, తోరణాలతో నింపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జడ్పీటీసీ సభ్యురాలు తెనాలి నిర్మలమ్మ, ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ రాధ విచ్చేశారు. పాఠశాల కరస్పాండెంట్ చైతన్య కుమార్ రెడ్డి వీరిరువురిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హిందూ పండుగల్లో సంక్రాంతి పండుగకు విశిష్టమైన స్థానముందన్నారు. మన జీవన విధానాన్ని తెలిపే గొప్ప సాధనాలు పండుగలన్నారు. ఎక్కడెక్కడో వున్న కుటుంబ సభ్యులంతా ఈ పండుగకు ఒక చోట చేరి, తారతమ్యాలు మర్చిపోయి ఆనందంగా పండుగ వాతావరణంలో మునిగి తేలుతారన్నారు. పిండి వంటలు చేయడం, ఇళ్లంతా కల్లాపి చల్లి అందమైన ముగ్గులు వేయడం, కొత్త బట్టలు ధరించడం, బంధువుల రాకపోకలు, హరిదాసు వేషధారణలు, గాలిపటాలు ఎగరవేయడం, కోడి పందాలు, ఎడ్ల పందాలు ఇలా ఒకటేమిటి ఈ పండుగంతా ప్రత్యేకతల సమ్మేళనమే అని అన్నారు. అనంతరం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు వేరువేరుగా ఆటపోటీలు నిర్వహించారు గెలుపొందిన వారికి ప్రత్యేక బహుమతులు అందజేశారు. అలాగే బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం చిన్నారులపై రేగిపళ్లు గుమ్మరిస్తూ ఆశీర్వదించారు. పాఠశాల ఆవరణంలో భోగి మంటలు వేసి ఒకరికొకరు సంక్రాంతి శుభాకాంక్షలు చెప్పుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రబాబు, వైస్ ప్రిన్సిపాల్ ఏడుకొండలు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్‌వాడీకేంద్రంలో ముందస్తు సంక్రాంతి వేడుకలు





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని ఎస్‌టి కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ కార్యకర్త కె.రమణమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్తానిక ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత, సూపర్‌వైజర్ ఎం.రత్నమ్మల సూచనలతో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులకు హరిదాసు, రైతు తదితర వేషధారణలు గావించారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను గురించి చిన్నారులకు షకీలా వివరించారు. భోగిమంటలు వేసి ముగ్గులు వేసి సంక్రాంతిని తలపింపజేశారు. ఈపండుగల ప్రాధాన్యత, ప్రాచీన సాంప్రదాయాలను వారికి తెలియజేలా వేషధారణలు గావించి వివరించారు. ఈ వేడుకలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో అంగన్‌వాడీకేంద్ర సహాయకురాలు, చిన్నారులు, వారి తల్లులు, పలువురు మహిళలు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో విద్యార్థి మృతి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం కొత్తపాళెం సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉదయగిరి జస్వంత్ (15)అనే విద్యార్థి మృతి చెందాడు. అప్పారావుపాళెంకు చెందిన జస్వంత్ రేషన్‌సరుకుల కోసం మోటర్‌సైకిల్‌పై కొత్తపాళెంకు వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. జస్వంత్ ముందువెళుతున్న ట్రాక్టర్‌ను క్రాస్‌చేసే సమయంలో ఎదురుగా మరో మోటర్‌సైకిల్‌రాగా ఢీకొట్టడంతో క్రిందపడిపోగా ట్రాక్టర్ టైరు క్రిందపడి తీవ్రగాయాలపాలై అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్‌ఐ ఎస్.సాయిప్రసాద్ సంఘటనాస్థలానికి చేరుకొని పరిశీలించి ప్రాథమిక విచారణ జరిపారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టంకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్‌ఐ సాయిప్రసాద్ తెలిపారు.

## 16 వరకు సబ్సిడిరుణాల దరఖాస్తుల గడువు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం వివిద కార్పోరేషన్ల ద్వారా సబ్సిడితో కూడిన రుణాల మంజూరుకు ఈనెల 16వ తేదీలోగా అర్హులు దరఖాస్తులు చేసుకోవాలని ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్ పేర్కొన్నారు. ఆత్మకూరు పురపాలక సంఘం పరిధిలో వెనుకబడిన సంక్షేమశాఖ, ఇతరు కార్పోరేషన్ల ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వారికి జీవనోపాధి కల్పించేందుకు సబ్సిడితో రుణాలను మంజూరు చేయనుందని ఆయన తెలిపారు. ఆన్‌లైన్‌లో ఈనెల 16వతేదీలోగా దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. రుణాలకు దరఖాస్తులు చేయువారు ఆన్‌లైన్‌లో ఏపిఓబిఎంఎంఎస్ అనే వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తుదారులు కులం, పుట్టినతేదీ సర్టిఫికేట్లు, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, పాస్‌పోర్ట్‌సైజ్‌ఫోటో, బ్యాంక్‌పాస్‌బుక్‌లతో సెల్‌ఫోన్‌నెంబర్‌తో ఆన్‌లైన్ సెంటర్లలో కానీ, సమీపసచివాలయాల్లో కానీ దరఖాస్తులు చేసుకోవాలని కమీషనర్ గంగాప్రసాద్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఉన్నత విద్యకు హైకోర్టు అనుమతి

● న్యాయశాఖ ఉద్యోగుల సంఘం హర్షం

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** ముందస్తు అనుమతి లేకుండా పదోన్నతుల కోసం ఉన్నత విద్య అభ్యసించిన న్యాయశాఖ ఉద్యోగుల ఉన్నత విద్యకు రాష్ట్ర హైకోర్టు అనుమతి మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఆదేశాలతో ఉద్యోగుల పదోన్నతికి మార్గం సుగమం అయిందని నెల్లూరు జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు వై.సురేష్, పివి నారాయణరెడ్డి తదితరులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా న్యాయశాఖలో ఉన్నత చదువులు చదివి హైకోర్టు అనుమతి పొందిన ఉద్యోగులు 26 మంది ఉన్నారు. వీరిలో సూపరింటెండెంట్ స్థాయి నుంచి సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా న్యాయశాఖ సిబ్బంది ఎం.వినయ్ నరసింహ కుమార్, ఎం.కమలమ్మ, పి.ఉషా కిరణ్, షేక్ ఖాదర్ బాషా, పి.సురేష్ బాబు, ఎం.శివయ్య, ఎం.శ్రీనివాసులు, ఎండి మహబూబ్ అలీ, ఆర్.ప్రేమ్ కుమార్, శ్రీధర్, ఎం.సమత, ఎస్.సురేష్‌బాబు, ఎండి జావిద్ అహ్మద్, కే.పరంధామయ్య, ఎన్.అనిత, డివి సుబ్బారావు, గంగా భవాని దేవి, పత్రి తిరుపతిరావు, పొదిలి వెంకటేశ్వర్లు, కరేటి మస్తాన్ బాబు, పి.మాధవి, సిహెచ్ ప్రసూన, వై.శ్రీనివాస ప్రసాద్, టి.రవికుమార్, ఎం.నివేదిత, కే.సుభాషిణి ఉన్నారు. జిల్లా న్యాయశాఖ ఉద్యోగ సంఘం కృషి వలన ఇది సాధ్యమైందని న్యాయశాఖ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కోర్టు విధుల బహిష్కరణ

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** గుంటూరు జిల్లా పొన్నూరు బార్ అసోసియేషన్‌కు చెందిన సీనియర్ న్యాయవాది బి.ప్రకాష్ రావుపై పొన్నూరు పోలీసులు జరిపిన దాడిని నిరసిస్తూ శుక్రవారం నెల్లూరు న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. దీనితో వివిధ కోర్టులో కేసులు విచారణ జరగకపోవడంతో వాయిదా పడ్డాయి. నెల్లూరు నగరంలో కోర్టు విధుల బహిష్కరణ కార్యక్రమాన్ని నెల్లూరు బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులతోపాటు మహిళా న్యాయవాదుల రెప్రజెంటేటివ్ రేఖా రాణి తదితరులు పర్యవేక్షించారు.

విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంపై

# అభియోగాలు అసత్యం

## విద్యార్థుల భవిష్యత్తు పట్ల నిబద్ధతతో ఉన్న విశ్వవిద్యాలయం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (వీఎస్‌యు) పై ఇటీవలి కాలంలో లేవనెత్తబడిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణ, ఫలితాల ప్రకటన, సర్టిఫికెట్ల జారీ వంటి అంశాల్లో ఫలితాలను సకాలంలో అందిస్తున్నాము. ఎప్పుడైనా కొంత జాప్యం జరిగినప్పటికీ, అవి ఏ విద్యా సంస్థలోనైనా సహజమని, అవి వ్యవస్థాకృతమైన తప్పిదాలుగా చిత్రీకరించడం తగదని వారు వ్యాఖ్యానించారు.

**పరీక్షల విభాగంపై విమర్శలు తగవు :** పరీక్షల విభాగం తగిన సమయానుకూలతతో పని చేస్తోందని, ఫలితాల ప్రకటనలో అవకతవకలు జరుగలేదని ఉపకులపతి ప్రొఫెసర్ విజయభాస్కర్ రావు స్పష్టం చేశారు. 'పరీక్షల ఫలితాలను రెండుసార్లు విడుదల చేశారన్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదు. కొన్ని ఫలితాల్లో జరిగిన సాంకేతిక సమస్యల వల్ల చిన్న సవరణలు చేయడం జరిగింది. అవి విద్యార్థుల ఫలితాలను ప్రభావితం చేయలేదని గమనించాలి. ఇది సాంకేతిక సమస్యల పరిష్కారానికి సంబంధించిన అంశం మాత్రమే' అని తెలిపారు.

**మాల్ ప్రాక్టీస్‌పై కఠిన చర్యలు :** పరీక్షల నిర్వహణలో మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడిన వారిపై ప్రత్యేక కమిటీ ద్వారా దర్యాప్తు జరుపుతున్నామని, ఎవరైనా తప్పు చేసినట్లుగా నిర్ధారణకు వస్తే, వారికి యూనివర్సిటీ రూల్స్ ప్రకారం తగిన శిక్షలు తప్పవని విశ్వవిద్యాలయం స్పష్టం చేసింది. "మాల్ ప్రాక్టీస్‌ను సహించేది లేదు. న్యాయబద్ధమైన విద్యా విధానాలను పాటించడంలో విశ్వవిద్యాలయం సంపూర్ణ నిబద్ధతతో ఉంది, అని ఉపకులపతి పేర్కొన్నారు.

**విద్యార్థుల ప్రయోజనమే లక్ష్యం :** విద్యార్థుల ఫలితాల జాప్యం, సర్టిఫికెట్ల జారీ వంటి అంశాలు విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేయకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు. వారి భవిష్యత్తు పట్ల విశ్వవిద్యాలయం అత్యంత బాధ్యతతో వ్యవహరిస్తుంది. ప్రతి సమస్యకు సమర్థ పరిష్కారం అందించేందుకు విశ్వవిద్యాలయం కట్టుబడి ఉందని తెలిపారు.

**ప్రతిష్ఠతో నడుస్తున్న విశ్వవిద్యాలయం :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఎన్నో సంవత్సరాలుగా విద్యా రంగంలో విశిష్ట ప్రతిష్ఠను సంపాదించుకుంది. ఇటీవల వచ్చిన ఆరోపణలు విద్యా సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీయడమే లక్ష్యంగా లేవనెత్తబడినవిగా అనిపిస్తున్నాయని అధికారులు తెలిపారు. "ప్రతి విద్యా సంస్థలో కొన్ని చిన్న సమస్యలు సహజం. కానీ అవి ప్రాధాన్యం లేని అంశాలు, విద్యార్థులపై ఎటువంటి ప్రభావం చూపవు. ఆరోపణల వెనుక ఉన్న అసత్య ప్రచారాన్ని అంగీకరించలేము," అని విశ్వవిద్యాలయం యాజమాన్యం పేర్కొంది.

**సాంకేతిక సమస్యల పరిష్కారంపై దృష్టి :** పరీక్షల విభాగం ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ విద్యార్థులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రయత్నిస్తున్నదని అధికారులు తెలిపారు. "సాంకేతిక సమస్యలు వచ్చినపుడు తగిన సవరణలు చేయడం సహజం. విద్యార్థుల జీవితాలను రక్షించడం, వారికి న్యాయం చేయడం మా మొదటి కర్తవ్యం,' అని ఉపకులపతి అన్నారు.

**నమ్మకంతో ముందుకు సాగుదాం :** విద్యార్థులు, తల్లిదండ్రులు విశ్వాసంతో ఉండాలని, ఆరోపణల వెనుక ఉన్న నిజాలను తెలుసుకోకుండా మోసపోవద్దని విశ్వవిద్యాలయం విజ్ఞప్తి చేసింది. 'విశ్వవిద్యాలయం ప్రతిష్ఠను కాపాడుతూ, విద్యార్థుల అభ్యున్నతికి ప్రతి క్షణం కృషి చేస్తుంది' అని వారు హామీ ఇచ్చారు.

**విద్యార్థుల హితమే మా లక్ష్యం :** విద్యార్థుల ప్రయోజనాలే తమ ప్రథమ ప్రాధాన్యమని, వారికి ఉత్తమ విద్యా అవకాశాలు కల్పించేందుకు విశ్వవిద్యాలయం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని అధికారులు తేల్చి చెప్పారు. 'సమస్యల పరిష్కారంలో తగిన పారదర్శకత, సమయస్ఫూర్తితో పని చేస్తూ, ప్రతి విద్యార్థికి మేలు చేయడమే మా లక్ష్యం,' అని విశ్వవిద్యాలయం ప్రకటించింది. 2024 సంవత్సరములో విశ్వవిద్యాలయం సకాలంలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి, ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరికీ సుమారుగా 7500 డిగ్రీ, 5600 పీజీ విద్యార్థులకు 'ప్రొవిషనల్ సర్టిఫికెట్స్, మార్క్స్ మెమోస్' అందజేయడం జరిగింది.

**సంపూర్ణ న్యాయం, భవిష్యత్తు పై నమ్మకం :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం న్యాయబద్ధతతో విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి ఉంది. ఈ విశ్వవిద్యాలయం ప్రతిష్ఠకు ఎటువంటి భంగం కలగకుండా ప్రతిఒక్కరు సహకరించాలని విశ్వవిద్యాలయ యాజమాన్యం విజ్ఞప్తి చేస్తుంది.

ప్రగతిస్కూల్లో కోలాహలంగా

# ముందస్తు సంక్రాంతి వేడుకలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని ప్రగతి ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలను అత్యంత కోలాహలంగా నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ ఎస్.రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు ఆనందోత్సాహాలతో భోగి మంటలు వేశారు. సాంప్రదాయదుస్తులు ధరించారు. రంగురంగుల రంగవల్లులను తీర్చిదిద్దారు. గొబ్బెమ్మలు పెట్టి ప్రాచీన సాంప్రదాయాలక నుగుణంగా నృత్యాలు చేశారు. సరస్వతి విగ్రహం, వినాయకవిగ్రహం తదితర విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. విద్యార్థులు హరిదాసు, గంగిరెద్దులు, జంగందేవర, సోదెమ్మ తదితర వేషధారణలు గావించారు.



స్కూలు ఆవరణలో ఈ సంక్రాంతి సంబరాలు అత్యంత కోలాహలంగా సాగించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొని తిలకించారు. ప్రాచీన సంస్కృతి, సాంప్రదాయాలను విద్యార్థులకు రామ్మోహన్‌రెడ్డి వివరించారు. హిందువులకు అత్యంత ప్రాధాన్యత కలిగిన భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ముందుగానే తిలకించేలా విద్యార్థులతో కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. స్కూలు ఆవరణనంతా ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా అలంకరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రామ్మోహన్‌రెడ్డి, స్కూల్ డైరెక్టర్ ఎస్.అమరావతి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మంత్రి ఆనం ఆదేశాలతో మండలంలో

# పర్యటించిన అధికారులు

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ఏఎస్ పేట మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న దేవాలయాలను దేవాదాయ శాఖ అధికారులు పర్యటించి నివేదికలను తయారు చేశారు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న దేవాలయాలను పరిశీలించి మరమ్మతులకు గురైన దేవాలయాలను గుర్తించి కొలతలు తీసి నివేదికలను తయారుచేసి అందజేయనున్నట్లు తెలిపారు ఒక్కొక్క దేవాలయానికి మరమ్మతుల నిమిత్తం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయనున్నట్లు అధికారులు తెలిపారు దేవాలయాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని మండల టిడిపి నేతలు కోరిన వెంటనే స్పందించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దేవాదాయ శాఖ అధికారులను నివేదికలు అందించాలని సూచించారు దాంతో ఎండోమెంట్ అధికారులు ఏఎస్పేట మండలంలో పర్యటించి వివరాలు నమోదు చేశారు. ఈ మేరకు అడిగిన వెంటనే స్పందించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి మండలంలోని అన్ని గ్రామాల నాయకులు ప్రజలు తరపున తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కుష్టు వ్యాధిపై ఇంటింటి సర్వే




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కుష్టు వ్యాధి పై ఇంటింటి సర్వేపై శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. డిస్ట్రిక్ట్ లెప్రసీ, టీబి అధికారి డాక్టర్ ఎస్‌కే ఖాదరవల్లి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్య అధికారులు, నోడల్ సిబ్బందికి కుష్టి వ్యాధి పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 20వ తేదీ నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు జరుగు ఎల్సిడిసి కార్యక్రమములో ఇంటింటి సర్వే నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక వాలంటీరు ఒక ఆశ ఒక టీముగా ఏర్పడి ఇంటింటి సర్వే నిర్వహించాలని తెలియజేశారు. అందులో వ్యాధి ప్రాథమిక లక్షణాలు, అనుమానితులను ఏ విధంగా గుర్తించాలో ఈ కార్యక్రమంలో తెలియజేయడం జరిగింది. జిల్లాలో 1879 టీములను ఏర్పాటు చేసి కొత్త కేసులు గుర్తించడానికి ఒక ప్రణాళికను ఏర్పరచుకొని ఆ ప్రణాళిక ప్రకారము ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సర్వే చేయాలని డాక్టర్ సురేంద్రబాబు వివరించారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఐటి అధికారి సతీష్, డాక్టర్ సునీత, నరసింహులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కోడిపందెం స్థావరాలు పై దాడులు



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల పరిధిలోని తూర్పు పూండ్ల గ్రామంలో కోడి పందేలను నిర్వహిస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న ఎస్సై క్రాంతి కుమార్ తన సిబ్బందితో కలిసి కోడిపందెం స్థావరాలపై దాడులు చేయగా కోడి పందెం దారులు పన్నెండు, మందితో పాటు, ఒక కోడి పుంజును, 9100,నగదును, స్వాధీనపరచుకున్నట్లు సైదాపురం ఎస్ఐ క్రాంతి కుమార్ తెలిపారు

# లక్ష్మి నరసింహస్వామి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి శోభ

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండ పై వేంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నందు శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా అబిషేకం, గోవింద నామ సంకీర్తనలతో గిరిప్రదక్షిణ అనంతరం స్వామి వారు ప్రత్యేక పుష్పాలంకరణలతో భక్తులకు వైకుంఠ ద్వారం నుండి ఉత్తరద్వార దర్శనమిచ్చారు. సాయంత్రం పల్లకి సేవ కార్యక్రమాలు ప్రధాన అర్చకులు భాస్కరా చార్యులు వైదిక పర్యవేక్షణలో కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. తెల్లవారుజాము నుండి భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి మాట్లాడుతూ.. స్వామి వారి ఆశిస్సులు అందరికి ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు. శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి కోలాట భజన మండలి వారి కోలాటం భక్తులను అలరించింది. వైకుంఠ ఏకాదశి ఉభయకర్తలుగా పొంగూరు నారాయణ కుటుంబ సభ్యులు, పూలంగి సేవ, ఉత్తర ద్వార దర్శనం నకు కీ.శే ప్రత్తి రమేష్‌బాబు



కుటుంబ సభ్యులు వ్యవహరించగా ఆలయ కార్యనిర్వ హణాధికారి వేమూరి గోపి, అర్చకులు కృష్ణమాచార్యులు, మురళీధరా చార్యులు, అప్పలా చార్యులు, రాఘవాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జలదంకిలో వైకుంఠ ఏకాదశి వైభవం..




**జలదంకి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన జలదంకిలోని చెన్నకేశవ స్వామి దేవస్థానంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి వైభవంగా జరుపుకున్నారు. ఉదయం పల్లకి సేవ కార్యక్రమం ప్రధాన అర్చకులు బుజయ్య వేదిక పర్యవేక్షణలో కూరపాటి మాలకొండరెడ్డి (చిన్న) ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండి భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు పల్లకి సేవలో స్వామివారిని గ్రామోత్సవం నిర్వహించారు. స్వామివారు ప్రత్యేక పుష్కలంకరణలతో భక్తుల వైకుంఠ ద్వారం నుండి ఉత్తర ద్వారా దర్శనమిచ్చారు. గోవింద నామ సంకీర్తనలతో ఆలయం మార్మోగింది. ఈ సందర్భంగా కూరపాటి మాలకొండ రెడ్డి మాట్లాడుతూ.. స్వామి వారి ఆశీస్సులు జలదంకి మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని తెలిపారు. అనంతరం కోలాటం, డీజే లతో అత్యంత వైభవంగా స్వామివారి పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పులగుంట మధుమోహన్ రెడ్డి, రామచంద్రారెడ్డి, ముడీ కిషోర్ రెడ్డి, ఆతిన శ్రీనివాసులు, శంభోతు మనోహర్, కుట్టు బోయిన మధు, కమతం సుబ్బారావు, వెంకట రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సోమశిల హైలెవల్‌కెనాల్‌ను నిర్లక్ష్యం చేయడం విచారకరం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మెట్టప్రాంతాలకు సాగునీరందిచాలన్న లక్ష్యంగా ప్రారంభించిన సోమశిల హైలెవల్‌కెనాల్‌ను ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం అత్యంత విచారకరమని రైతుసంఘ నాయకులు పేర్కొన్నారు. సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు నెల్లూరులో జరుగనున్న సందర్భంగా జిల్లాలోని పలు సమస్యల పరిష్కారం కోరుతూ వివిద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహిస్తున్నారు. అందులోభాగంగా సోమశిల హైలెవల్‌కెనాల్ విషయమై శుక్రవారం రైతుసంఘం ఆధ్వర్యంలో ఆత్మకూరులో ప్రత్యేక సదస్సు నిర్వహించారు. సోమశిల హైలెవల్ కెనాల్ నిర్మించి ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లోని ఆరుమండలాల వ్యవసాయాభివృద్ధికి సాగునీరు అందించేలా 11సంవత్సరాల క్రితం ప్రారంభించి ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా పూర్తికాకుండా నిలిచిపోయిందని వారు పేర్కొన్నారు. 58గ్రామాలకు ఏడు రిజర్వాయర్లను నిర్మించి 90వేల ఎకరాలకు సాగునీరు, రెండున్నర లక్షల మందికి త్రాగునీరు అందించి ఫ్లోరైడ్‌బాధనుండి రక్షించేలా ఈ హైలెవల్‌కెనాల్ నిర్మాణం అత్యంత అవసరమని వారు పేర్కొన్నారు. అలాంటి ప్రాధాన్యత కలిగిన సోమశిల హైలెవల్‌కెనాల్‌కు రానున్న బడ్జెట్‌లో తగినంతగా నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తిచేయాలని వారు పేర్కొంటూ ఆమేరకు ప్రభుత్వంపై వత్తిడితెచ్చేందుకు నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఆత్మకూరు, అనంతసాగరం, ఉదయగిరి, దుత్తలూరు, మర్రిపాడు, విం.మూరు తదితర మండలాల రైతుసంఘ నాయకులు ఈ సదస్సులో పాల్గొని ప్రసంగించారు. వెలుగొండ ప్రాజెక్టు నుండి పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ పూర్తిచేసి



సమావేశంలో ప్రసంగిస్తున్న రైతుసంఘ నాయకులు

సుమారు 85వేల ఎకరాలను సస్యశ్యామలం చేసేందుకు ప్రతిపాదించిన పనులు నత్తనడకన సాగుతున్నాయని వారు పేర్కొన్నారు. ఈకాలువ పనులకు నిధులు కేటాయించి జలదంకి, వింజమూరు, కొండాపురం మండలాలకు సాగునీటిని అందించే ప్రణాళికతో తయారైన ఈ రిజర్వాయర్ నిధులకొరతతో పనులు చేపట్టలేదన్నారు. జిల్లాలో ఈప్రాంతమంతా వ్యవసాయం మీదే ఆధారపడి జీవించే ప్రజానీకం అధికంగా ఉందన్నారు. ప్రణాళికలు తయారుచేయడంతోపాటు అందుకుతగిన నిధులు కేటాయించి పనులు చేయిస్తూ అందుబాటులోకి తేవడంవలన మాత్రమే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజలను చైతన్యపరుస్తూ జాతాను నిర్వహించి ప్రజలను సమీకరించి సదస్సులు నిర్వాహించాలని తీర్మానించారు. ఈనెల23వతేదీన ఉదయగిరి పట్టణంలోని పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ పనులను పూర్తిచేసి ప్రజలకు అందించాలని కోరుతూ సదస్సు నిర్వహించి వెలుగొండ ప్రాజెక్టు పూర్వాపరాలను చర్చించాలని తీర్మానించారు. ఫిబ్రవరి1,2,3తేదీల్లో సిపిఎం రాష్ట్ర మహాసభల అనంతరం సోమశిల హైలెవల్‌కెనాల్ పనులను ఆరుమండలాల నుండి ప్రజలను సమీకరించి రైతుసదస్సు నిర్వాహించాలని కూడా తీర్మానించారు. ఈసమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి మూలి వెంగయ్య, జిల్లా కౌలురైతులసంఘ ఉపాధ్యక్షుడు గంటా లక్ష్మిపతి, జిల్లారైతుసంఘ ఉపాధ్యక్షుడు లక్కు కృష్ణప్రసాద్, జిల్లా సహాయకార్యదర్శి, ఉదయ గిరిప్రాంత రైతునాయకుడు కాకు వెంకటయ్య, వింజమూరు రైతుసంఘ నాయకుడు బయన్న, అనంతసాగరం రైతుసంఘ నాయకుడు గాడి సుధాకర్, ప్రముఖ న్యాయవాది, సంయుక్తకిసాన్‌మోర్చా ఆత్మకూరు ప్రాంత కన్వీనర్ కె.వి.శేషారెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు.

సూర్య



విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాళెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9963827227

## ప్రసన్న వెంకటేశ్వరస్వామి వైకుంఠ శోభ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మాగుంట లేఔట్‌లోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని భక్తులు శుక్రవారం తెల్లవారుజాము నుండి ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. భక్తులు భారీగా తరలి వచ్చి ఉత్తర ద్వార దర్శనము చేసినారు. అనంతరం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామిని దర్శించి తరించినారు. స్వామివారికి విశేషమైన పూల అలంకరణ చేసినారు. దేవస్థానం వారు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసి వారికి తీర్థప్రసాదములు ఆందించినారు.

## శబరి శ్రీరామ క్షేత్రంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దర్గామిట్టలోని శ్రీ శబరి శ్రీరామ క్షేత్రంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు తెల్లవారుజాము నుండి స్వామివారిని దర్శించడానికి భారీగా ఆలయంకు తరలివచ్చారు. స్వామి వారిని విశేషంగా పూలతో ఆలంకరించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు దేవస్థానం వారు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## రాజరాజేశ్వరి అమ్మవారికి రాహుకాలం పూజలు

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరులోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా అమ్మవారికి భక్తులు భారీగా తరలి వచ్చినారు. అమ్మవారికి రాహుకాల పూజలు చేసి రాహుకాల దీపాలు వెలిగించి అమ్మవారిని దర్శించుకున్నారు. దేవస్థానం వారు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. సాయంత్రం 6 గంటలకు వేద పారాయణం 6:30 గంటలకు పల్లకి సేవ కార్యక్రమం జరిగిందని దేవస్థానం ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంకు ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

